క్లుప్తంగా

చేయూత



బచ్చన్నపేట: మండలంలోని కేసిరెడ్డిపల్లి గ్రామంలో మృతి చెందిన చొప్పరి యాకయ్య కుటుంబ సభ్యులకు 2002 ఎస్ఎస్‌సీ బ్యాచ్ విద్యార్థులు ఆర్థిక చేయూతను అందించారు. శుక్రవారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి రూ. 30 వేల సాయం అందించారు. పూర్వ విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

టీషర్టుల పంపిణీ



దేవరుప్పుల: మండలంలోని కడవెండిలో దళిత సామాజికవర్గానికి చెందిన డప్పు కళాకారులకు మాసంపెల్లి బక్కయ్య జ్ఞాపకార్థం కుమారుడు భాస్కర్‌జీ టీషర్టులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డప్పు కళాకారుల ఆటతోనే సామాజిక ఉద్యమాలు, ఉత్సవాలు మొదలుకొని ఆఖరికి మానవుడికి తుది వీడ్కోలు పలికే ఆటలోనూ దళిత డప్పు కళాకారుల ప్రాధాన్యత గొప్పదన్నారు. ఇలాంటి కళాకారులకు ప్రభుత్వం తోడ్పాటు అందించాలని కోరారు.

నర్సయ్య సేవలు మరువలేనివి



నివాళులర్పిస్తున్న పద్మశాలి సంఘం నాయకులు

పాలకుర్తి టౌన్: చేనేత సహకార ఉద్యమాన్ని ప్రారంభించిన గుంటక నర్సయ్య పంతులు పద్మశాలి సమాజానికి, చేనేత ఉద్యమానికి, విద్యారంగానికి చేసిన సేవలు మరువలేనివని కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ మేడారపు సుధాకర్ అన్నారు. గుంటక నర్సయ్య 122వ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ కమిటీ అధ్యక్షుడు సుధాకర్ ఆధ్వర్యంలో పద్మశాలి కుల సంఘం నాయకులు నర్సయ్య పంతులు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. రమేష్, ఎల్లయ్య, మార్కండేయ్య, సోమేశ్వర్, వెంకటేశ్వర్లు, ఉప్పలయ్య, శ్రీనివాస్, వరప్రసాద్, మార్గం సతీష్, శ్రీధర్, గౌరయ్య, దేవేందర్, అంజనేయులు, వసంత్, శివసాయి పాల్గొన్నారు.

రోడ్డుకు మరమ్మతు

తొర్రూరు రూరల్: డివిజన్ కేంద్రం నుంచి మాటేడు మీదిగా బొడ్లాడ గ్రామానికి వెళ్లే రోడ్డును లయన్స్ క్లబ్ తొర్రూరు వారి ఆధ్వర్యంలో శుక్రవారం మరమ్మతులు చేశారు. ప్రధానంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ సూర్నం రాంనర్సయ్య ఆధ్వర్యంలో గుంతల మయంగా ఉండి ఎంతో ప్రమాదకరంగా ఉన్న రోడ్డుపై మట్టి, సీసీ మెటీరియల్స్‌తో చేపట్టారు. సరేష్, రవీందర్‌రెడ్డి, వజినపల్లి శ్రీనివాస్, శంకర్ పాల్గొన్నారు.

ఘనంగా దసరా

సాక్షి నెట్‌వర్క్: చెడుపై మంచి విజయం సాధించినందుకు గుర్తుగా గురువారం కులమతాలకు అతీతంగా దసరా పండుగను ప్రజలు జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. ఉదయాన్నే దేవాలయాలను సందర్శించుకున్న భక్తులు వాహనాల పూజతోపాటు ఆయుధ పూజలను కనుల పండువగా నిర్వహించారు. జమ్మి చెట్లకు పూజలు నిర్వహించి రావణాసురుడి ప్రతిమలను దహనం చేశారు.

జనగామ: రేణుకా ఎల్లమ్మ ఆలయంలో..



నర్మెటలో..



జనగామ: అభయాంజనేయ స్వామి ఆలయంలో..



జనగామ రూరల్: శామీర్‌పేట దసరా వేడుకల్లో మార్కెట్ కమిటీ చైర్మన్ శివరాజ్, గ్రామస్తులు



చిల్పూరు పోలీస్ స్టేషన్‌లో ఆయుధ పూజ చేస్తున్న ఎస్సై నవీన్‌కుమార్





జనగామ: వీవర్స్ కాలనీలో..



జనగామ: పెంబర్తిలో రావణవధ..



చిల్పూరు: శమీ పూజలో చిల్పూరు ఆలయ చైర్మన్ శ్రీధర్‌రావు



స్టేషన్‌ఘన్‌పూర్: దసరా వేడుకల్లో ప్రజలు



కొడకండ్ల: మార్కండేయ ఆలయంలో..



స్టేషన్‌ఘన్‌పూర్: శివునిపల్లిలో..



పాలకుర్తి టౌన్: సోమేశ్వర యూత్ ఆధ్వర్యంలో ..



జనగామ: పాతబీటు బజార్‌లో..



స్టేషన్‌ఘన్‌పూర్: శివునిపల్లిలో..



కొడకండ్ల: ఆయుధ పూజ చేస్తున్న ఎస్సై రాజు



దేవరుప్పుల: పోలీస్‌స్టేషన్‌లో..



లింగాలఘణపురంలో..



స్టేషన్‌ఘన్‌పూర్: పోలీస్‌స్టేషన్‌లో జమ్మి పూజలో సీఐ తదితరులు



స్టేషన్‌ఘన్‌పూర్: ఎల్లమ్మగుడి వద్ద..



బచ్చన్నపేట: సాల్వాపూర్‌లో..



జఫర్‌గఢ్: జమ్మిచెట్టు వద్ద పూజ చేస్తున్న గ్రామస్తులు



రఘునాథపల్లి: పోలీస్‌స్టేషన్‌లో..



జనగామ: తహసీల్దార్ కార్యాలయం వద్ద లక్ష్మీగణపతి ఆలయంలో జమ్మిపూజలు



చిల్పూరులో జంగిటి కుమార్ ఇంటి నుంచి కంకణాలు తీసుకెళ్తున్న దంపతులు

నమూనా ఇల్లు.. నత్తనడకకు ఆనవాళ్లు



నత్తనడకన సాగుతున్న ఇందిరమ్మ ఇంటి నమూనా

తరిగొప్పుల: రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన నిరుపేదలకు నీడ కల్పించేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకానికి శ్రీకారం చుట్టి లబ్ధిదారులకు అవగాహన కల్పించేందుకు నమూనా ఇల్లు నిర్మాణం నిర్మించాలని నిర్ణయించింది. ప్రతీ మండలకేంద్రంలోని మండల రెవెన్యూ కార్యాలయం సమీపంలో నమూన ఇంటిని నిర్మాణం ప్రారంభించారు. కానీ తరిగొప్పుల మండలకేంద్రంలో మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో చేపట్టిన నమూనా ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పనులు మాత్రం నత్తనడకకు ఆనవాళుగా మారింది. బేస్‌మెంట్ లెవల్‌లోనే ఇంటి నిర్మాణం పనులు ఆగిపోయాయి. ఇందిరమ్మ ఇళ్ల నమూనా పనులు ముందుకు సాగకపోవడంతో మండల ప్రజలు అయోమయంలో ఉండిపోయారు.

నల్ల నర్సింహులు పోరాటం చిరస్మరణీయం

దేవరుప్పుల: విస్నూర్ దేశ్‌ముఖ్‌ల ఆగడాలను అంతమొందించే దిశలో ఉద్భవించి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో కీలక పాత్ర పోషించిన నల్ల నర్సింహులు పోరాట పటిమ చిరస్మరణీయమని పలు పార్టీ నాయకులు కొనియాడారు. మండలంలోని కడవెండి పడమటితోట ముఖ ద్వార వద్ద నల్ల నర్సింహులు స్మారక స్తూపం వద్ద ఆయన జయంతి వేడుకలు నిర్వహించి ఘననివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన పోరాట జీవితం, స్వాతంత్ర్య సమరంలో చూపిన త్యాగం, రైతన్న సాయుధ ఉద్యమంలో పోషించిన పాత్ర, బీసీ సమాజ హక్కుల కోసం చేసిన కృషి వెరసీ, తెలంగాణ ఉద్యమానికి ఊపిరిలూదిన నల్లా నర్సింహులు కుటుంబ త్యాగం స్ఫూర్తిదాయకమన్నారు. తాటిపెల్లి మహేష్, హన్మంతు, బిట్ల రామచొక్కం, మజార్, నల్ల యాదగిరి, ఉపేందర్, రామచంద్రు, భాషిపాక అంజయ్య, ప్రభాకర్ పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న నాయకులు

చిల్పూరు ఆలయంలో మాస కల్యాణం



చిల్పూరు: బుగులు వేంకటేశ్వరస్వామి సన్నిధిలో శుక్రవారం శ్రవణ నక్షత్రాన్ని పురస్కరించుకుని సుదర్శన హోమం, మాస కల్యాణంతో భక్తులతో కిక్కిరిసింది. ఉదయం అర్చకులు రవీందర్‌శర్మ, రంగాచార్యులు వేద మంత్రాల నడుమ సుదర్శన హోమం, స్వామి వారికి మాస కల్యాణం నిర్వహించారు. ఆలయ ఈఓ లక్ష్మీప్రసన్న, చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావుల ఆధ్వర్యంలో పేర్ని లక్ష్మణ్‌రావు–ప్రభావతిలు భక్తులకు అన్న ప్రసాదం వితరణ చేశారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ వెంకటయ్య, ధర్మకర్తలు గణగోని రమేశ్, గోలి రాజశేఖర్, తాళ్లపల్లి బుచ్చయ్య, చల్లా వెంకటరమణాదేవి, వీరన్న, మల్లికార్జున్, హరిశంకర్, కృష్ణ, కుర్ర వసంత పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలి



పాలకుర్తి: రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్ అన్నారు. శుక్రవారం వల్మిడి గ్రామంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వల్మిడి ఆలయ అభివృద్ధి మాజీ మంత్రి దయాకర్‌రావు హయాంలో జరిగిందని అన్నారు. వీరమల్ల, వంగ సైదులు, నీరటి సోమన్న, కత్తి సైదులు, తాళ్లపల్లి సోమనారాయణ, భీమన్న, రాములు, వెంకటయ్య పాల్గొన్నారు.

నివాళి

రఘునాథపల్లి: వేపలగడ్డతండాకు చెందిన మాలోతు సోమ్లానాయక్ (80) శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు గ్రామానికి చేరుకొని సోమ్లానాయక్ మృతదేహాన్ని సందర్శించి పూల దండలతో నివాళులర్పించారు. బీఆర్ఎస్ నాయకులు కొర్ర రాజేందర్‌నాయక్, హరినాయక్, అంజనేయులు, భూక్య భజన్‌నాయక్, సంతోష్‌నాయక్ తదితరులు ఉన్నారు.

‘స్థానికం’లో కాంగ్రెస్‌కు గుణపాఠం తప్పదు

మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

దేవరుప్పుల: మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకీ స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజల గుణపాఠం తప్పదని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే నిర్దేశిత సమయంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకుండా పల్లెల్లో అభివృద్ధి కుంటుపడిందన్నారు. రెండేళ్లపాటు తాత్సారం చేసి బీసీల విషయంలో జీఓ చెల్లదని తెలిసి కూడా మెప్పు కోసం జీఓ విడుదల చేసి ఎన్నికలకు పోవడంలో కుట్ర దాగి ఉందన్నారు. ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ శ్రేణులు కాంగ్రెస్ హామీలను రచ్చబండ వద్ద చర్చకు తీసుకువస్తూ విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు. మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు తీగల దయాకర్, చింత రవి, మండల నాయకులు చిలుపురం సోమయ్య, ఎల సుందర్, గోలి చిన్న ఉప్పల్‌రెడ్డి, లొడంగి వెంకటేశ్వర్లు, గిరి యాదవ్, బిల్లా యాదవరెడ్డి, గుండె రమేష్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎర్రబెల్లి దయాకర్‌రావు

ముగిసిన శరన్నవరాత్రి ఉత్సవాలు

సాక్షి నెట్‌వర్క్: జిల్లా వ్యాప్తంగా దేవీ శరన్నవరాత్రోత్సవాలు శుక్రవారం ఘనంగా ముగిశాయి. అమ్మవారి విగ్రహాలను డప్పు వాయిద్యాలతో ఊరేగించి చెరువుల్లో నిమజ్జనం చేశారు.



నర్మెట: వెల్దండలో అమ్మవారి ఊరేగింపు



జనగామ: కుంకుమార్చన చేస్తున్న మహిళలు



జనగామ: బాలాజీనగర్ శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో..



స్టేషన్‌ఘన్‌పూర్‌లో పల్లకిలో అమ్మవారిని ఊరేగిస్తున్న భక్తులు



లింగాలఘణపురంలో..



పూజ చేస్తున్న డీసీసీ ఉపాధ్యక్షుడు నర్సింహారెడ్డి తదితరులు



పాలకుర్తి టౌన్: యువచైతన్య యూత్..



జఫర్‌గఢ్‌లో..

గాంధీ జయంతి వేడుకలు

సాక్షి నెట్‌వర్క్: మహాత్మా గాంధీ జయంతి వేడుకలను జిల్లా వ్యాప్తంగా గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలువురు ఆయన సేవలను కొనియాడారు.

పాలకుర్తి: ఈరవెన్నులో గాంధీ విగ్రహావిష్కరణలో ఆర్యవైశ్య సంఘం నాయకులు, గ్రామస్తులు

స్టేషన్‌ఘన్‌పూర్: గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

జనగామ: పిరమిడ్ స్పిర్చువల్ ఆధ్వర్యంలో ర్యాలీ..

నర్మెట: గ్రామ పంచాయతీలో..

బచ్చన్నపేట: పోచన్నపేటలో..

రఘునాథపల్లి: కంచనపల్లిలో..

దేవరుప్పుల: నివాళులర్పిస్తున్న ఎంపీడీఓ సురేష్‌కుమార్

జఫర్‌గఢ్‌లో..

జనగామ: నివాళులర్పించిన ఏఎంసీ చైర్మన్ శివరాజ్

తరిగొప్పులలో..

కాంగ్రెస్ గెలుపునకు కృషి చేయాలి

దరఖాస్తులు స్వీకరిస్తున్న హరిబాబుగౌడ్

బచ్చన్నపేట: స్థానిక ఎన్నికల్లో మండలంలో కాంగ్రెస్ పార్టీ గెలుపునకు కృషి చేయాలని ఆ పార్టీ మండల ఇన్‌చార్జ్ బండకింది హరిబాబుగౌడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఆర్ అండ్ బీ అతిథి గృహంలో మాజీ ఎంపీటీసీ ఎండీ మసూద్ ఆధ్వర్యంలో జెడ్పీటీసీ అభ్యర్థులు దరఖాస్తు పత్రాలను సమర్పించారు. జంగిటి విద్యానాథ్, మాసపేట రవీందర్‌రెడ్డి, నల్లగోని బాలకిషన్‌గౌడ్, గుర్రపు బాల్‌రాజు, ఇజ్జగిరి రాములు, జంగిలి స్వామి, జిల్లా సందీప్, జిల్లెల్ల దయాకర్‌రెడ్డి, మధురెడ్డి, గిద్దెల రమేష్, మహాత్మాచారి. శ్రీనివాస్, సురేందర్‌రెడ్డి, కనుకయ్య పాల్గొన్నారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
జనగామ :
9951602871
Office mail : wglsakshiadvt@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
కె. మల్లేశ్ (S.R) : 9849921793 (జనగామ)
ఎస్. అనిల్ (S.R) : 9949363827 (పాలకుర్తి)
ఎల్. అనిల్ (S.R) : 8074977328 (స్టే॥ ఘన్‌పూర్)